# News Update

**July 2026**




# సారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు

గ్రంథాలయం

# సారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు




**08-07-2026:** ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల హైస్కూల్ సారిపల్లిలో జెడి ఫౌండేషన్ విజయనగరం వారి సౌజన్యంతో పాఠశాల లైబ్రరీకి ఫర్నీచర్, లాకర్లు, కుర్చీలు మరియు చదువుకునే టేబుల్స్ మరియు 1500 వందల పుస్తకాలు కూడా అందించటం జరిగినది. ఈ కార్యక్రమంకి 2-ఆంధ్రా గర్ల్స్ BN NCC కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శ్రీ గోపేందర్ గారు విచ్చేసి విద్యార్థులకి సందేశం ఇచ్చారు. అలాగే DEO విజయనగరం శ్రీ మాణిక్యం నాయుడు గారు ప్రారంభోత్సవం చేసారు. ఈ ప్రారంభోత్సవమునకు ముఖ్య అతిదిగా విచ్చేసిన లోకసత్తా రాష్ట్ర అధ్యక్షులు బీసెట్టి బాబ్జీగారికి జెడి ఫౌండేషన్ విజయనగరం సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయటమైనది.






## గ్రంథాలయం

# సారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు



## విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి



– డీఈవో మాణిక్యం నాయుడు

**జనం న్యూస్–నెల్లిమర్ల:** విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకునేలా ఉపాధ్యాయులు ప్రేరణ తీసుకురావాలని జిల్లా విద్యాశాఖాధికారి యు. మాణిక్యం నాయుడు అన్నారు. జాయిన్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉంగా ఆదినారాయణ తన స్నేహితుల సహకారంతో మండలంలోని సారిపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని డీఈవో మాణిక్యం నాయుడు బుధవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తక పఠనంపై ఆసక్తి పెరిగే విధంగా ఉపాధ్యా యులు అవగాహన కల్పిం చాలని అన్నారు. తను చదువుకున్న పాఠశాలలో ఆదినారాయణ గ్రంథాల యం ఏర్పాటుకు ముందు కు రావడం అభినందనీయమని అన్నారు. లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి ఆదినారాయణ సంకల్పం మిగిలిన పూర్వ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. గ్రంథాలయాలను ఉపయోగించు కునేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శిగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పి పద్మావతి, రిటైర్డ్ హెడ్మాస్టర్ బోను మహంతి ఆదినారాయణ, గ్రామస్తులు, గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఆదినారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

JANAM EVENING DAILY 09-07-2026




## సాక్షి

## గ్రంథాలయాలతో వ్యక్తిత్వ వికాసం

● డీఈఓ మాణిక్యంనాయుడు

**నెల్లిమర్ల రూరల్:** మండలంలోని సారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీబీఐ మాజీ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ సౌజన్యంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని డీఈఓ మాణిక్యంనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్సీసీ కమాండింగ్ అధికారి గోపేంద్ర, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ, జిల్లా సైనికాధికారి కృష్ణారావు, మాజీ సైనికుడు ఉంగా ఆదినారాయణ, హెచ్ఎం పద్మావతి పాల్గొన్నారు.



నూతన గ్రంథాలయంలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఈఓ, తదితరులు





## విద్యాదానం




# బాలికల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్స్ ఏర్పాటు

**07-07-2026:** ఈ రోజు సామాజిక సేవలో భాగంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెందుర్తి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విన్నపం మేరకు సీలింగ్ ఫ్యాన్స్ అవసరం నేపద్యంలో ఫౌండేషన్ సభ్యులు వెంకట్ గారి చోరవతో శ్రీ మృణాళిని పిళ్ళై, శ్రీ భగీరత్ టోడా, శ్రీమతి శివచందన తదితరులు ఆర్థిక సాయంతో హాస్టల్ కు ఐదు సీలింగ్ ఫ్యాన్స్ ఈ రోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి సత్యవతిగారు ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ కే. కృష్ణ గారు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యాదానం

# బాలికల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్స్ ఏర్పాటు




PUBLISHED FROM: VISAKHAPATNAM, NALGONDA | Circulated in : ANDHRA PRADESH & TELANGANA | Editor:KAMPELLI NAGESWARA RAO | Associate Editor:N.ARUN BHASKAR (HARI)

## పెందుర్తి సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహంకు దాతల సహకారంతో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్స్ వితరణ



పెందుర్తి,(దిఇన్వెస్టిగేషన్): సామాజిక సేవలో భాగంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పెందుర్తి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాశీలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి విన్నపం మేరకు సీలింగ్ ఫ్యాన్స్ అవ-సరం నేపద్యంలో ఫౌండేషన్ సభ్యులు వెంకట చౌరవతో మృణాళిని పిళ్ళై, భగీరత్ బోడా, శివచందన తదితరులు ఆర్థిక సాయంతో హాస్టల్ కు ఐదు సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు. ఈసందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యవతి ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు కే కృష్ణ ,జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



**విద్యాదానం**




# విలువల బడి

గత సంవత్సర కాలంగా ప్రభుత్వ విద్యార్థులకు పాఠశాల అనంతరం విలువలతో కూడిన విధ్యను నేర్పుతూ ఉభయ తెలుగురాష్ట్రాలలోని విద్యార్థులను ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చిదిద్దటంలో ముఖ్య భూమిక పోషిస్తున్న జేడీ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ "విలువల బడి".



విలువల బడి, గుర్రాలపాలెం (విశాఖపట్నం)

విద్యాదానం

జెడి ఫౌండేషన్
JD FOUNDATION
VISAKHAPATNAM
Phone : 9441517259
పర్యావరణ పరిరక్షణ సమాజ శ్రేయస్సు

# విలువల బడి




విలువల బడి, ఏనుగల్లు, తెలంగాణా

విద్యాదానం

# విలువల బడి

జెడి ఫౌండేషన్
JD FOUNDATION
VISAKHAPATNAM
Phone : 9441517259
పర్యావరణ పరిరక్షణ సమాజ శ్రేయస్సు





విలువల బడి,
యడవల్లి
తెలంగాణా





విద్యాదానం

# విలువల బడి








విలువల బడి
నారక్కపేట, తెలంగాణ





**పర్యావరణం**

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పెందుర్తి విద్యార్థులతో విత్తన బంతులు తయారీ










**01-07-2026:** ఈ రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పెందుర్తి (పులగాని పాలెం రోడ్డు) విద్యార్థిని విద్యార్థులతో తురాయి, మహాగణ, కానుగ, మోదుగ, చింత, కుంకుడు, టాటోబియా, సీతాఫలం, సపోటా, తదితర విత్తనాలతో విత్తన బంతులు చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా విత్తన బంతుల ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించి తదుపరి విద్యార్థులచే విత్తన బంతులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెందుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీ షేక్ జిలానీ గారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో అనవసరమైన మెసేజ్ లకు స్పందించ వద్దని, చదువుపై దృష్టి సారించాలని కోరారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ తారకేశ్వరరావు గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విత్తన బంతుల ఆవశ్యకత ఎంతో ఉందని వాటిని మా స్కూల్ విద్యార్థులతో చేయించడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ గోవింద రావు గారు, శేషగిరిరావు గారు, ఇతర స్కూల్ సిబ్బంది, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణ ర్యాలీ చేయడం జరిగింది.







# పర్యావరణం

# గోరపల్లి రైతు వ్యవసాయ క్షేత్రంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం

**14-07-2026:** ఈ రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెందుర్తి మండలం గోరపల్లి గ్రామంలో కే. వెంకట సన్యాసిరావుగారి వ్యవసాయ క్షేత్రంలో జేడీ ఫౌండేషన్ ద్వారా జీవీఎంసీ సమకూర్చిన కొబ్బరి, మామిడి, సపోటా, పనస, నేరేడు, తదితర పండ్ల జాతి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సన్యాసిరావు గారు మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పలు రకాల పండ్ల జాతి మొక్కలు పెంచే విధంగా మారాలని కోరారు. మొక్కలు సమకూర్చడంలో ఫౌండేషన్ చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ గ్రూప్ సభ్యులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.










**పర్యావరణం**

# గోరపల్లి రైతు వ్యవసాయ క్షేత్రంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం






BEFORE

AFTER



# పర్యావరణం




# గవర్నమెంట్ వన్ సెంట్ లే-అవుట్లో మొక్కలు నాటే కార్యక్రమం

**21-07-2026:** ఈ రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీబీఐ మాజీ జేడీ శ్రీ వి వి లక్ష్మీనారాయణ గారి పిలుపు మేరకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెర్రిపోతులపాలెం గవర్నమెంట్ వన్ సెంట్ లే-అవుట్లో జీవీఎంసీ సమకూర్చిన కానుగ, కదంబ, మహాగణ టాబోబియా, సపోటా, నేరేడు, వేప, మామిడి, పనస తదితర మొక్కలను కాలనీ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు కలసి నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ గౌరవ అధ్యక్షుడు శ్రీ బిహెచ్ రామారావు గారు మాట్లాడుతూ కాలనీలో పచ్చదనం పెంపొందించేందుకు జేడీ ఫౌండేషన్ సహకారంతో వేసిన మొక్కలను బాధ్యతగా పెంచాలని కాలనీ వాసులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కే. భాస్కరరావు గారు, సెక్రటరీ పి. రవి గారు, గోపి గారు,సత్యం గారు, వీరబాబు గారు, రెడ్డి గారు, మహిళా సభ్యులు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.










పర్యావరణం

# గవర్నమెంట్ వన్ సెంట్ లే-అవుట్లో మొక్కలు నాటే కార్యక్రమం




నేను సైతం మొక్క నాటి
పచ్చదనానికి ఊతమిస్తాను!
నేను సైతం ముందు తరానికి
మంచి గాలిని వీచనిస్తాను
!......



జెర్రిపోతులపాలెం వన్ సెంట్
గవర్నమెంట్ కాలనీలో
మొక్కలు నాటే కార్యక్రమంలో
ఉత్సాహంగా పాల్గొన్న ఒకటవ
తరగతి చదువుతున్న శ్యామ్

# పర్యావరణం

# గవర్నమెంట్ వన్ సెంట్ లే-అవుట్లో మొక్కలు నాటే కార్యక్రమం




## పర్యావరణ పరిరక్షణకు కృషి

జెర్రిపోతులపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జేడీ ఫౌండేషన్ సభ్యులు పిలుపునిచ్చారు. జెర్రిపోతులపాలెం ఒక సెంటు ప్రభుత్వ కాలనీలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. జీవీఎంసీ, ఫౌండేషన్ సంయుక్త సారథ్యంలో జరిగిన కార్యక్రమంలో గానుగ, కదంబం, మహాగని, టాబోబియా, సపోటా, నేరేడు, వేప, మామిడి, పనస కలిపి 300 మొక్కలు నాటారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు బీహెచ్ రామారావు, కాలనీ అధ్యక్షులు కె. భాస్కరరావు, కార్యదర్శి పి. రవి, గోపీ, సత్యం, వీరబాబు, మహిళలు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న జేడీ ఫౌండేషన్ సభ్యులు


RNI NO.APTEL/26/A1208
మీకోసం మన పత్రిక
MEEKOSAM MANA PATRIKA తెలుగు వార్తాపత్రిక
EDITOR: P.PRABHAKARA RAO meekosammanapatrika@gmail.com Cell : 9966668227


## పచ్చదనానికి 'జేడీ ఫౌండేషన్' ఊపిరి

### జెర్రిపోతులపాలెంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం





**విశాఖపట్నం, జూలై 21, మీకోసం మనపత్రిక న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ పిలుపు మేరకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెందుర్తి మండలం జెర్రిపోతులపలెం గవర్నమెంట్ వన్ సెంట్ లేఅవుట్‌లో బృహత్తర మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీఎంసీ సమకూర్చిన కానుగ, కదంబ, మహాగణి, టాబోబియా, సపోటా, నేరేడు, వేప, మామిడి, పనస తదితర విభిన్న రకాల మొక్కలను కాలనీ సభ్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు ఉత్సాహంగా నాటారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు జేడీ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని బాధ్యతాయుతంగా కాపాడుకుని పెంచాల్సిన బాధ్యత కాలనీ వాసులందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కే. భాస్కరరావు, సెక్రటరీ పి. రవి, సభ్యులు గోపి, సత్యం, వీరబాబు, రెడ్డిలతో పాటు కాలనీ మహిళలు, జేడీ గ్రూప్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
విలేకరులు కావలెను: 8333936819


## మొక్కల పెంపకంతో ప్రతి ఇల్లు నందనవనం!

### వన్ సెంట్ లేఅవుట్ లో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం

విశాఖపట్నం(భారత్ స్పందన)జూలై 22: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ ఇచ్చిన పిలుపు మేరకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జెర్రిపోతులపాలెంలోని ప్రభుత్వ వన్ సెంట్ లేఅవుట్‌లో విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు.జీవీఎంసీ అందించిన కానుగ, కదంబ, మహాగని, టాబోబియా, సపోటా, నేరేడు, వేప, మామిడి, పనసతో పాటు పలు రకాల నీడ, ఫల వృక్షాలను కాలనీ సభ్యులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు సంయుక్తంగా నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు బి.హెచ్. రామారావు మాట్లాడుతూ కాలనీలో పచ్చని వాతావరణం ఏర్పడేందుకు జేడీ ఫౌండేషన్ చేపట్టిన కార్యక్రమం అభినందనీయమని అన్నారు.





నాటిన ప్రతి మొక్కను కుటుంబ సభ్యుడిలా భావించి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలని కాలనీ వాసులకు సూచించారు. మొక్కలను నాటడం ప్రారంభం మాత్రమేనని, అవి పెద్ద వృక్షాలుగా ఎదిగే వరకు వాటి బాధ్యత అందరిదేనని పేర్కొన్నారు.జేడీ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా వృక్షారోపణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచడంతో పాటు ప్రతి కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కె. భాస్కరరావు, కార్యదర్శి పి. రవి, సభ్యులు గోపి, సత్యం, వీరబాబు, రెడ్డి, మహిళా సభ్యులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమం అనంతరం నాటిన మొక్కలను సంరక్షించి పచ్చని కాలనీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని నిర్ణయించారు.

# ఎస్ ఆర్ డిజి స్కూల్ విద్యార్థులతో విత్తన బంతులు తయారీ







**25-07-2026:**

ఈ రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీబీఐ మాజీ జేడీ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారి సూచనతో S R digi హై స్కూల్ (ములగాడా) విద్యార్థిని విద్యార్థులతో సీతాఫలం, సపోటా, చింత, కుంకుడు, మద్ది, టాబోబియా, తురాయి, మహాగణ, సుబాబుల్, పెద్ద గురివింద, ఏనుగు బాదం, గంగ రావి, తదితర విత్తనాలతో విత్తన బంతులు చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా విత్తన బంతుల ఆవశ్యకత, తయారు చేసే విధానం విద్యార్థులకు వివరించి తదుపరి విద్యార్థులచే విత్తన బంతులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఆర్ డిగ్గి డి జి ఎం శ్రీ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విత్తన బంతులతో కొండ ప్రాంతాలలో, నదీ పరివాహక ప్రాంతాలలో పచ్చదనం పెంపొందించడం జరుగుతుందని దీని వలన పర్యావరణ పరిరక్షణకు మేలు చేసేవారు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి అశ్వినీ గారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ శివ కుమార్ గారు ఇతర సిబ్బంది మరియు జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.









# పర్యావరణం

**సాక్షి**

## విత్తన బంతుల తయారీపై అవగాహన



విద్యార్థులకు విత్తన బంతుల తయారీని వివరిస్తున్న ఉపాధ్యాయులు

**మల్కాపురం:** పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా సీబీఐ మాజీ డైరక్టర్ జేడీ లక్ష్మీనారాయణ సూచనతో స్థానిక జింక్ ఫ్యాక్టరీ వద్ద ఎస్.ఆర్.డిగ్గి హైస్కూల్ విద్యార్థులకు సీడ్ బాల్స్ ఆవశ్యకత, తయారీపై శనివారం అవగాహన కల్పించారు. పాఠశాల డీజీఎం మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విత్తన బంతులతో కొండ ప్రాంతాలల్లో, నది పరివాహక ప్రాంతాల్లో పిచికారీ జరిపితే పచ్చదనం పెంపొందించవచ్చని, దీని వలన పర్యావరణ పరిరక్షణకు మేలు చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు సీతాఫలం, సపోటా, చింత, కుంకుడు, మద్ది, టాబోబియా, తురాయి, మహాగణ, సుబాబుల్, పెద్ద గురివింధ, ఏనుగు బాదం, గంగ రావి తదితర విత్తనాల తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ అశ్విని, వైస్ ప్రిన్సిపాల్ పి.శివకుమార్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ డిజి స్కూల్ విద్యార్ధులతో విత్తన బంతులు తయారీ







THE INVESTIGATION
NATIONAL TELUGU DAILY
Volume : 13 Issue :172 Sunday, July-26, 2026
Pages : 4 Price : 5/-


## ఎస్ ఆర్ డిగ్గీ స్కూల్ విద్యార్థులతో విత్తన బంతులు చేసే కార్యక్రమం నిర్వహించిన జేడీ ఫౌండేషన్



**గాజువాక,(దిఇన్వెస్టిగేషన్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీబీఐ మాజీ జేడీ వి వి లక్ష్మీనారాయణ సూచనతో ఎస్ ఆర్ డిజి హై స్కూల్ (ములగాడ) విద్యార్థిని విద్యార్థులతో సీతాఫలం, సపోటా, చింత, కుంకుడు, మద్ది, టాబోబియా, తురాయి, మహాగణ, సుబాబుల్, పెద్ద గురివింద ,ఏనుగు బాదం , గంగ రావి ,తదితర విత్తనాలతో బంతులు చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ముందుగా విత్తన బంతుల ఆవశ్యకత, తయారు చేసే విధానం విద్యార్థులకు వివరించి తదుపరి విద్యార్థులచే విత్తన బంతులు చేయించడం జరిగింది. ఈకార్యక్రమశీలో పాల్గొన్న ఎస్ ఆర్ డిగ్గీ డి జి ఎం మోహన్ రెడ్డి మాట్లాడుతూ విత్తన బంతులతో కొండ ప్రాంతాలలో , నదీ పరివాహక ప్రాంతాలలో పచ్చదనం పెంపొందించడం జరుగుతుందని దీనివలన పర్యావరణ పరిరక్షణకు మేలు చేసేవారు అవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశ్వినీ, వైస్ ప్రిన్సిపాల్ శివ కుమార్ ఇతర సిబ్బంది , జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



**గిరి ప్రదక్షిణ**

# సింహాచలం గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు హెర్బల్ ఫుట్ మసాజ్ చేసిన జేడీ ఫౌండేషన్ సభ్యులు







**28-07-2026:**

ఈ రోజు సామాజిక సేవలో భాగంగా శ్రీ సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 28-07-2026 సాయంత్రం 6:00 గంటల నుండి SM Car wash ( NAD వంటిల్లు దగ్గర) ప్రాంగణంలో సింహాచలం గిరి ప్రదర్శన చేసే భక్తులకు హెర్బల్ ఆయిల్ తో ఫుట్ మసాజ్ చేయడం జరిగింది, గిరి ప్రదక్షిణకు లక్షలాది మంది తరలి వచ్చిన కార్యక్రమంలో మోకాళ్ళు నొప్పులతో ఇబ్బంది పడుతున్న వేలాదిమంది భక్తులకు ప్రత్యేకంగా తయారు చేయించిన హెర్బల్ ఆయిల్ తో ఫుట్ మసాజ్ గ్రూప్ సభ్యులు చేయడం జరిగింది. దీనితో పాటు గోపాలపట్నం, లక్ష్మీ నగర్ వాస్తవ్యులు శ్రీమతి లక్ష్మీగారు ఒళ్ళు నెప్పులు, జ్వరంతో ఇబ్బంది పడుతున్న భక్తులకు ఉచితంగా మందులు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంతో ఓపికతో సుమారు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ గ్రూప్ సభ్యులు పాల్గొని సేవలు అందివ్వడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు అందరినీ జేడీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణగారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.






## గిరి ప్రదక్షిణ

# సింహాచలం గిరి ప్రదక్షిణ భక్తులకు ఫుట్ మసాజ్ ఏర్పాటు

















# గిరి ప్రదక్షిణ

Volume : 13 Issue :174 | Wednesday, July-29, 2026 NATIONAL TELUGU DAILY Pages : 4 | Price : 1/-
PUBLISHED FROM: VISAKHAPATNAM, NALGONDA | Circulated in : ANDHRA PRADESH & TELANGANA | Editor:KAMPELLI NAGESWARA RAO | Associate Editor:N.ARUN BHASKAR (HARI)

## సింహగిరి గిరి ప్రదర్శనలో పాల్గొన్న భక్తులకు

## హెర్బల్ ఫుట్ మసాజ్ చేసిన జేడీ ఫౌండేషన్ సభ్యులు




**గోపాలపట్నం,(దిఇన్వె స్టిగేషన్):**సామాజిక సేవలో భాగంగా సింహాచలం గిరిప్రదర్శన సందర్భంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 6:00 గంటల నుండి ఎస్ ఎం కార్ వాష్ ఘుంప్త ( ఎన్ ఏ డి వంటిల్లు దగ్గర) ప్రాంగణంలో సింహాచలం గిరి ప్రదర్శన చేసే భక్తులకు హెర్బల్ ఆయిల్ తో ఫుట్ మసాజ్ చేశారు , గిరిప్రదక్షిణకు లక్షలాది మంది తరలి వచ్చిన కార్యక్రమంలో మోకాళ్ళ నొప్పులతో ఇబ్బంది పడుతున్న వేలాదిమంది భక్తులకు ప్రత్యేకంగా తయారు చేయించిన హెర్బల్ ఆయిల్ తో ఫుట్ మసాజ్ గ్రూప్ సభ్యులు మసాజ్ చేయడం జరిగింది దీనితో పాటు గోపాలపట్నం,లక్ష్మీ నగర్ వాస్తవ్యులు లక్ష్మీ ఒంటి నెప్పులు, జ్వరంతో, ఇబ్బంది పడుతున్న భక్తులకు ఉచితంగా మందులు అందించారు. ఈకార్యక్రమంలో ఎంతో ఓపికతో సుమారు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ గ్రూప్ సభ్యులు పాల్గొని సేవలు అందివ్వడం జరిగింది. ఈసేవా కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు అందరినీ జేడీ ఫౌండేషన్ చైర్మన్ వి వి లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించారు.



## జేడీ ఫౌండేషన్ సేవలు

గిరి ప్రదక్షిణకు తరలివచ్చిన భక్తులకు ఎన్ఎస్టిఎల్ వద్ద జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నడిచి అలసిపోయిన భక్తులకు ప్రత్యేకంగా తయారు చేసిన ఔషధ తైలంతో పాద మర్దనలు చేసి ఉపశమనం కల్పించారు. జేడీ ఫౌండేషన్ సభ్యులు భక్తులకు అవసరమైన మందులను పంపిణీ చేస్తూ సహాయ సహకారాలు అందించారు.




PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
విలేకరులు కావలెను: 8333936819

## అలసిన అడుగులకు.. ఆత్మీయ స్పర్శ!

**జేడీ లక్ష్మీనారాయణ దిశానిర్దేశంలో... గిరిప్రదక్షిణ భక్తులకు ఉచిత మసాజ్ సేవలు. 32 కిలోమీటర్ల గిరి నడకకు... నిమిషాల్లో ఉపశమనం!**

**ఎన్ఏడి(భారత్ స్పందన) జులై 28:** గిరిప్రదక్షిణ భక్తి పారవశ్యంలో తేలియాడే వేళ..భక్తకోటికి ఆప్యాయ సేవలందించడంలో తాముసైతం భాగస్వాములమయ్యామని నిరూపించింది 'జేడీ ఫౌండేషన్'. సీబీఐ మాజీ జేడీ, సంస్థ వ్యవస్థాపకులు వి.వి. లక్ష్మీనారాయణ మార్గదర్శకత్వం, దిశానిర్దేశం మేరకు సింహాచల అప్పన్న స్వామివారిని దర్శించుకునేందుకు 32 కిలోమీటర్ల మేర సుదీర్ఘంగా సాగే గిరిప్రదక్షిణ భక్తులకు మంగళవారం సాయంత్రం ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.సుదీర్ఘ గిరిప్రదక్షిణలో దాదాపు 25 కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుని ఎన్ఏడీ వంటిల్లు సమీపంలోని 'ఎస్.ఎమ్ కార్ వాష్'ప్రాంగణానికి చేరుకున్న భక్తులకు ఫౌండేషన్ సభ్యులు ఘన నీరాజనాలు పలికారు. సుదీర్ఘ నడకతో కాళ్ల నొప్పులతో తీవ్రంగా అలసిపోయిన భక్తుల ఉపశమనం కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన హెర్బల్ ఆయిల్‌తో ఉచితంగా 'ఫుట్ మసాజ్' సేవలు అందించారు. నిమిషాల్లో లభించిన ఈ సేవా సాంత్వన భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.దీనితో పాటు గోపాలపట్నం, లక్ష్మీనగర్ నివాసి లక్ష్మి ఆధ్వర్యంలో ఒంటినొప్పులు,జ్వరంతో ఇబ్బందిపడుతున్న భక్తులకు ఉచితంగా ఔషధాలను పంపిణీ చేశారు.మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు ఫౌండేషన్ సభ్యులు ఎంతో ఓపికతో నిరంతరాయంగా ఈ సేవలను కొనసాగించారు."సామాజిక సేవే పరమావధిగా.. గిరిప్రదక్షిణలో అలసిపోయే భక్తజనానికి ఆప్యాయంగా లభించే చిన్న సేవ కూడా కొండంత ఉపశమనాన్ని ఇస్తుంది" అనే సంకల్పంతో సేవలందించిన సభ్యులను, ప్రతినిధులను జేడీ ఫౌండేషన్ చైర్మన్ వి.వి. లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించారు.గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి ఆటంకం లేకుండా, జేడీ లక్ష్మీనారాయణ గారి స్ఫూర్తితో ఈ వినూత్న సేవలను నిరంతరాయంగా అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులను, సభ్యులను భక్తులు ముక్తకంఠంతో ప్రశంసించారు.








ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించి తమ సేవా నిరతిని చాటుకున్నారు.

# సింహాచలం గిరి ప్రదక్షిణ భక్తులకు ఫుట్ మసాజ్ ఏర్పాటు

Vision.
The primary aim of bringing a change in the lives of the people with those who can contribute apart from identifying and committed towards possible development goals

Mission.
The precise goal in bringing together like-minded souls. connecting bright spots and recognize social initiatives. so that together we can make this world a better place .

**FOR DONATION**

SCAN & PAY WITH ANY UPI APP

# TOGETHER WE CAN TRANSFORM

**ALL DONATIONS TO JD FOUNDATION ARE EXEMPTED TAX UNDER 80G**


Address.
201. Sravanthi Apartments
MLA Colony Road 12. Banjara Hills
Hyderabad 500034
Mobile. +91 95819 33369
Email. info@jdfoundation.in


Join for Development
Bringing like minded together..!

JD Foundation Bank Account
Account No 918020069831801
AXIS BANK. MLA Colony
Hyderabad
IFSC Cod. UTIB0003774

/www.fb.com/jdfoundationhyd www.jdfoundation.in